నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

భైంసా : సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని కిసాన్ గల్లీలో గల నేతాజీ విగ్రహం వద్ద నేతాజీ జయంతిని పురస్కరించుకొని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సక్రమ మార్గంలో నడిచినప్పుడే దేశానికి గొప్ప భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, యువజన సంఘం అధ్యక్షుడు కాండ్లి సాయినాథ్, పోశెట్టి, రవి, బాలాజీ, శ్రీనివాస్, స్వామి, చిన్నగట్టు, కిసాన్ గల్లీ సర్పంచ్ అల్లకొండ సాయినాథ్, ముత్యంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కుంట రాజలింగులు, కోర్వ చిన్నన్న, నాయకులు గాలి రవి, మల్లేశ్, శ్రీనివాస్, డా. నగేశ్, డా. రజనీకాంత్, తదితరులు ఉన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, జనవరి 23 : కుభీర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు, కాంద్రాతి సంపత్, విజయ్‌భాస్కర్, మాధవి, లింగయ్య, రమేశ్, నర్సయ్య, శివరాజ్, గజేందర్ తదితరులు ఉన్నారు.

మహాగాంలో..

భైంసాటౌన్, జనవరి 23 : మండలంలోని మహాగాం గ్రామంలో భజరంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేతాజీని ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

■ ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్‌లో..

నిర్మల్‌టౌన్, జనవరి 23 : నిర్మల్ జిల్లా కేంద్రంలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోసు జయంతిని జరుపుకున్నారు. సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణవేణి, నూనె గంగాధర్, రమణ, నరేందర్, మహేందర్, దిలీప్, సాయి కుమార్, రాజు పాల్గొన్నారు.

భైంసాటౌన్ : మహాగాంలో నివాళులర్పిస్తున్న భజరంగ్ స్టార్ యూత్ సభ్యులు

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలి

■ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, జనవరి 23 : ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను దరించి కనుమరుగవుతున్న వస్త్ర పరిశ్రమలకు పూర్వవైభవం తీసుకురావాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్‌లోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కళా భారతి చేనేత, హస్త కళామేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి, కళాంకారి, మంగళగిరి, వరంగల్, గద్వాల్, జైపూర్, మధ్యప్రదేశ్, బెంగాల్ కాటన్. ఖాదీ వస్త్రాలను అందుబాటులో ఉంచారని తెలిపారు. జిల్లా ప్రజలు మేళాను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్ : మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

మామడ, జనవరి 23 : గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కమల్‌కోట్, రాయదారి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. ముథోల్ ఎమ్మెల్యే రామా రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సర్పంచ్‌లు ముత్యం రెడ్డి, హరిప్రియ భాస్కర్‌రావు, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో గోవర్ధన్, బాపు రెడ్డి, రాజారెడ్డి, నరేశ్, సుధీర్, రాంరెడ్డి, నరేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

ఒకరికి మూడు నెలల జైలు

భైంసా, జనవ 23 : కుభీర్ మండల కేంద్రానికి చెందిన ఆల్కే భోజన్న అనే వ్యక్తికి మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ భైంసా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి దేవేంద్రబాబు మంగళవారం తీర్పు వెలువరించారు. వివరాలిలా ఉన్నాయి. 6 జనవరి 2017లో కుభీర్ మండల కేంద్రానికి చెందిన అల్కే భోజన్న అదే గ్రామానికి చెందిన అల్కే చిన్నన్నపై గాజు సీసా ముక్కతో దాడి చేశాడు. దీంతో కుభీర్ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి భార్య కమల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

భైంసా కోర్టులో కేసు విచారించగా, ఏపీపీ అరుణ 9 మంది సాక్ష్యులను ప్రవేశపెట్టారు. దీంతో నేరం రుజువు కావడంతో నిందితుడు భోజన్నకు మూడు నెలల జైలు శిక్ష రూ. వెయ్యి జరిమానా విధిస్తూ జడ్జీ తీర్పు చెప్పారు.

అల్ఫోర్స్‌లో చిన్నారుల వేషధారణ

రామ, లక్ష్మణ, సీత, హనుమాన్ వేషధారణలో విద్యార్థులు

భైంసా, జనవరి 23 : భైంసాలోని అల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు రామ, లక్ష్మ, సీత, హనుమాన్ వేషధారణతో అలరించారు. విద్యార్థులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం లవ,కుశులు పాటల రూపంలో విద్యార్థులకు వినిపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

భైంసా, జనవరి 23 : క్రీడలతో మానిసికోల్లాసం లభిస్తుందని భైంసా పట్టణ న్యాయమూర్తి దేవేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ క్రీడలు ఆడడంపై ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఏపీపీ అరుణ, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు బోయిడి రఘు, న్యాయ వాదులు సీ శంకర్, జాకీ, మునీర్, మాధవి ఉన్నారు.



క్యారం ఆడుతున్న న్యాయమూర్తి దేవేంద్ర బాబు

నిర్మల్ జిల్లా క్రీడాకారుల ప్రతిభ

భైంసా, జనవరి 23 : తమిళనాడులో ఈ నెల 18 నుంచి 21 వరకు కేపీఆర్ కాలేజీ ఆఫ్ ఇంజినీ రింగ్ కోయం బత్తూర్‌లో సౌత్ జోన్ ఖేల్ ఇండియా ఉషూ ఉమెన్స్ లీగ్ పోటీలు నిర్వహించారు. తెలంగాణ నుంచి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో 64 మంది క్రీడాకారులు పాల్గొనగా నిర్మల్ జిల్లా నుంచి ఆరుగురు క్రీడాకారులు పాల్గొ ని రెండు కాంస్య పతకాలతోపాటు, రూ. 2 వేల క్యాష్ అవార్డు అందుకున్నారని కోచ్ శ్రీరాముల సాయికృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూనియర్స్ విభాగంలో రాథోడ్ స్వాతి, సీనియర్ విభాగంలో మాధురి, సబ్ జూని యర్ విభాగంలో నిర్విఘ్న, కావేరి, స్వేచ్ఛా రెడ్డి, నికిత ప్రతిభ చూపారని పేర్కొన్నారు. వీరిని జిల్లా క్రీడల అధికారి ఎంఏ నాపేఖాన్, జిల్లా అధ్యక్షుడు నగేశ్, కోశాధికారి స్వామి, తదితరులు అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి

దుకాణ వాణిజ్య సముదాయ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు

కుంటాల, జనవరి 23 : మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ అప్క గజ్జారాం పేర్కొన్నారు. మంగళవారం ఓలాలో ప్రత్యేక అభివృద్ధికి నిధులతో నిర్మించిన దుకాణ సముదాయాన్ని గ్రంథాలయం, దుకాణ వాణిజ్య సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న గ్రంథాలయాన్ని గ్రామ స్తులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఖనీష్ ఫాతిమా కోరారు. ఎంపీటీసీ కట్ట రవి, ఉప సర్పంచ్ రామ్‌జీ, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, కార్యదర్శి యోగేశ్, వీడీసీ చైర్మన్ నాలం మహేందర్, నాలం శ్రీనివాస్, ఎండపల్లి అశోక్, శరత్ గౌడ్, హైమద్ పాషా, ఎగ్గం నర్సింహులు పాల్గొన్నారు.

బాలికలకు ఆటల పోటీలు

తానూర్, జనవరి 23 : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఆటలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోటీలు నిర్వహించినట్లు సీడీపీవో శ్రీమతి తెలిపారు. కస్తూర్బా పాఠశాల ఎస్వో ఆలేఖ్య, సూపర్‌వైజర్ శారద, పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల, జనవరి 23 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో కబడ్డీ వాలీ బాల్, షాట్‌పుట్ మొదలగు క్రీడలు ప్రారంభమయ్యాయి. లింబా (కే) ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మిట్టపల్లి నర్సయ్య క్రీడల పోటీలను ప్రారంభించారు.

తానూర్ : కస్తూర్బా బాలికలతో మాట్లాడుతున్న సీడీపీవో శ్రీమతి

పద్మశాలీ సంఘం కార్యవర్గం

పద్మశాలీ సంఘం అధ్యక్షుడు అంకం రాజేందర్‌ని సన్మానిస్తున్న సభ్యులు

ఖానాపూర్, జనవరి 23 : ఖానాపూర్ (తిమ్మాపూర్) పద్మశాలీ సంఘం కార్యవర్గాన్ని సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, గౌరవ అధ్యక్షుడిగా రాజమౌళి, కార్యదర్శిగా చెట్‌పెల్లి దత్తాద్రి, ఉపాధ్యక్షులుగా అంకం శంకర్, బొప్పారపు రాజేశ్వర్, బైరి శ్రీనివాస్, ఆడెపు శంకర్, సలహాదారులుగా శ్రీధర్, లక్ష్మణ్, నారాయణ, శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులగా రాము, భీమలింగు, రమేశ్‌ను ఎన్నుకున్నారు. ఇందులో నాయకులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితుల సమస్యలపై విన్నవించాం

నిర్మల్‌టౌన్, జనవరి 23 : గల్ఫ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు వారికి ఉపాధి మార్గాలపై ప్రభుత్వానికి విన్నవించామని ప్రవాసమిత్ర లేబర్‌యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశీ పరికిపండ్ల తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని తాజ్‌డెక్కర్ హోటల్‌లో ప్రవాస భారతీయుల సమస్యలపై సమావేశం నిర్వహించగా ఆయన హాజరైనట్లు వివరించారు.

సదరం శిబిరానికి స్పందన

ఖానాపూర్ టౌన్, జనవరి 23 : ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానాలో మంగళవారం నిర్వహించిన సదరం శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా అర్థోఫెడిక్, పక్షవాతం ఉన్న వారితో పాటు అంగవైకల్యం ఉన్న చిన్న పిల్లలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. సదరం శిబిరంలో స్లాట్ బుక్ చేసుకున్న 50 మందిని పరీక్షించినట్లు అర్థోపెడిక్ వైద్యుడు అరుణ్‌రెడ్డి తెలిపారు. పిడియాట్రిక్ వాసు, జనరల్ ఫిజిషియన్ దయాకర్ తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముథోల్, జనవరి 23 : ముథోల్, బ్రహ్మణ్‌గాం సబ్ స్టేషన్ పరిధిలో గల పలు గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

కంప్యూటర్లు అందజేత

ఖానాపూర్ టౌన్, జనవరి 23 : ఖానాపూర్‌లోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సిమ్‌సైన్ కంపెనీ డైరెక్టర్ పంచాల సత్యనారాయణ 10 కంప్యూటర్లను అందజేశారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి రక్త పరీక్షలు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 23 : రక్తహీనత ముక్త్ తెలంగాణలో భాగంగా జిల్లాలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ రక్తహీనత పరీక్షలు బుధవారం నుంచినిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి ధన్ రాజ్ తెలిపారు. జిల్లాలో ఆర్బీఎస్కే బృందాల ద్వారా ఎనిమిది నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎనిమిది ఆర్బీఎస్కే బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో బృందం రోజుకు వంద మందికి పరీక్షలు చేస్తారన్నారు.

నేడు మండల సమావేశం

భైంసాటౌన్, జనవరి 11 : బుధవారం మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కోరారు.

పరామర్శ

కుంటాల, జనవరి 23 : మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో సుద్దపు మోహన్, నాగులపల్లి విఠల్ రావు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. ఎంపీపీ అప్క గజ్జారాం, నాయకులు సాంవ్లీ రమేశ్, వెంగల్ రావు, రమణారావు ఉన్నారు.

సమాజం చైతన్యం కోసం కృషి

సోన్, జనవరి 23 : సమాజాన్ని చైతన్యం చేసేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తోందని జన విజ్ఞాన వేదిక నిర్వాహకులు నర్సయ్య పేర్కొన్నారు. నిర్మల్ మండలం చిట్యాల్ గ్రామ ఉన్నత పాఠశాలలో 8, 9,10వ తరగతులకు నిర్వహించే జన విజ్ఞాన వేదిక చెక్‌ముఖి పోటీల ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. మండలస్థాయిలో ఎంపికైన వారికి జిల్లా స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, ఉపాధ్యాయులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కుమార్, పోతన్న, వహీద్, రాజేశ్వరి, దీవెన పాల్గొన్నారు.

బ్యాండ్‌సెట్ అందజేత

సోన్, జనవరి 23 : సోన్ మండలంలోని జాఫ్రాపూర్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ హైమాద్ మంగళవారం బ్యాండ్‌సెట్‌ను అందించారు. ఈనెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు ఈ సెట్‌ను అందించినట్లు తెలిపారు. హెచ్ఎం పుట్ట రవికిరణ్‌కుమార్, ఉన్నత పాఠశాల హెచ్ఎం టీ పరమేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా కన్వీనర్‌గా శ్రీనివాస్

నిర్మల్‌టౌన్, జనవరి 23 : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా కన్వీనర్‌గా రాజులదేవి శ్రీనివాస్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎం నరేందర్ నియామక పత్రాన్ని మంగళవారం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌కు అందించారు.

బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు

ప్రతిజ్ఞ చేయిస్తున్న అంగన్‌వాడీ అధికారులు

కుంటాల, జనవరి 23 : బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ విశారద సూచించారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కుంటాలలోని ఆదర్శ పాఠశాలలో బాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. ఏదైనా సమస్యలు ఉంటే 1098, 181 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు రాణి, సురేఖ, రేఖ, గుణ సుందరి, విమల ఉన్నారు.

చించోలి(బీ)లో అగ్నిప్రమాదం

సారంగాపూర్, జనవరి 23 : మండలంలోని చించోలి(బీ) గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించడంతో ఓ వ్యక్తికి గాయాల పాలయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. నేరడిగొండ మండల రాజురా గ్రామానికి చెందిన పెలియా నర్సోడ్ 9 నెలల క్రితం బతుకుదెరువు కోసం చించోలి(బీ) గ్రామానికి వచ్చాడు. అదే గ్రామానికి చెందిన వేణుగోపాల్‌రెడ్డి నూతనంగా నిర్మించిన షెడ్డులో కూరగాయాల దుకాణంతో పాటు పెట్రోల్, డీజిల్ అమ్ముతున్నాడు. మంగళవారం ఉదయం దుకాణం తెరిచి దీపం ముట్టించి దేవుడి ఫొటోల వద్ద పెట్టాడు. ప్రమాదవశాత్తు దీపం కిందపడి పెట్రోల్, డీజిల్‌పై పడడంతో మంటల ఒక్కసారిగా చెలరేగిపోయాయి. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలను ఆర్పివేశారు. అప్పటికే అందులోని కూరగాయాలు, మిగితా వస్తువులు దగ్ధమయ్యాయి. సుమారు రూ. 50 వేలు నష్టం జరిగింది. కాగా దుకాణంలో నర్సోడ్‌కు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స కోసం దవాఖానకు తరలించారు. ఘటన స్థలాన్ని ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి చేరుకొని జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. జడ్పీటీసీ పత్తి రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. నర్సోడ్‌ను పరామర్శించారు. ఇందులో నాయకులు దశరాజేశ్వర్ పాల్గొన్నారు.

అధికారులు సూచనలు తీసుకోవాలి

దిలావర్‌పూర్ జనవరి 23 : రైతులు పంటల సాగు సమయంలో వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకోవాలని ఏవో స్రవంతి సూచించారు. మంగళవారం న్యూ లోలంలో రైతు గడ్డం చిన్నరెడ్డి మక్కజొన్న క్షేత్రాన్ని ఆమె పరిశీలిం చారు.

ఎడ్‌బిడ్‌లో..

ముథోల్, జనవరి 23 : ఎడ్‌బిడ్ గ్రామంలో వరి క్షేత్రాన్ని రైతులతో కలిసి ఏవో భాస్కర్ పరిశీలించారు.

వైద్యుడి నిర్లక్ష్యంతో ఇన్ఫెక్షన్

భైంసా, జనవరి 23 : భైంసాలోని ఓ ప్రైవేటు వైద్యుడి నిర్లక్ష్యంతో ఓ మహిళ కాలికి ఇన్ఫెక్షన్ అయ్యింది. బాధితురాలి భర్త విఠల్ తెలిపిన వివరాల ప్రకారం.. రాహుల్ నగర్‌కు చెందిన లావణ్య ఏడాది క్రితం మెట్లపై నుంచి జారి కిందపడగా కాలు విరిగింది. దీంతో స్థానిక ప్రైవేటు దవాఖానలో ఆపరేషన్ చేయించుకుంది. ఆపరేషన్ సమయంలో వేసిన రాడ్ తీయించుకునేందుకు నెల రోజుల కింద మరో ప్రైవేట్ దవాఖానలో చేరింది. కాగా ఆపరేషన్ చేసిన సదరు వైద్యుడు రాడ్ తొలగించి వాచర్ మరిచినట్లు విఠల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో కాలుకు ఇన్ఫెక్షన్ రావడంతో ఇటీవల నిజామాబాద్‌లోని దవాఖానలో అక్కడి వైద్యులు కాలులో వాచర్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఇన్ఫెక్షన్ సోకిందని వైద్యులు పేర్కొన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆపరే షన్ చేసి వాచర్ తొలగించినట్లు తెలిపారు. సదరు వైద్యుడిని ఈ విషయమై నిలదీయగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎంపీపీగా బాధ్యతలు స్వీకరణ

లోకేశ్వరం, జనవరి 23 : అనారోగ్య వల్ల నెల రోజులు సెలవుపై వెళ్లిన ఎంపీపీ లలితా భోజన్న తిరిగి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

రాహుల్ యాత్రను అడ్డుకోవడం సరికాదు

నిర్మల్‌టౌన్, జనవరి 23 : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీ అస్సాంలో నిర్వహిస్తున్న న్యాయ యాత్రకు బీజేపీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

భారత్ వికసిత్ యాత్ర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీజీబీ చైర్‌పర్సన్ శోభ

కుంటాల, జనవరి 23 : మండల కేంద్రంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా, పీఎం సురక్ష యోజన, జన్‌ధన్ యోజన, పావలా వడ్డీ, పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్‌పర్సన్ శోభ పేర్కొన్నారు. రీజినల్ మేనేజర్ డీవీఎస్ రామారావు, ఎల్డీఎం చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ సంతోష్, సిబ్బంది వెంకటేశ్, సుమలత, కోటేశ్వర్‌రావు, విక్రమ్, భోజారాం, ఐకేపీ ఏపీఎం అశోక్, ఖాతాదారులు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్య పరీక్షలు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 23 : అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్టను పురస్కరించుకొని డా. వేణుగోపాలకృష్ణ నిర్మల్‌లోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, పరిశుభ్రత, మానసిక ధైర్యం వంటి అంశాలపై వృద్ధులకు అవగాహన కల్పించారు. వివేక్ కృష్ణ, గణేశ్, దర్శన్, అనురాధ, సిబ్బంది శోభ, రాకేశ్, యశోద తదితరులు ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ

నిర్మల్ అర్బన్, జనవరి 23 : మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్, సాయికృష్ణ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 8 మంది వాహనదారులను మంగళవారం కోర్టులో హాజరుపర్చారు. వీరికి న్యాయస్థానం రూ.6100 జరిమానా విధించింది. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.